www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

సంపుటి - 2 సంచిక -312 సోమవారం 27 జనవరి 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -6 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

# దావోస్ ఒప్పందాలతో మనవైపే ప్రపంచం చూపు




**తెలంగాణ పారిశ్రామిక అభివృద్ధికి మరింత ఊతం**

**ప్రజా ప్రభుత్వంలో రాష్ట్ర సంస్కృతికి పెద్దపీట**

**కర్షకులకు, కూలీలకు భరోసా గణతంత్ర వేడుకల్లో**

**గవర్నర్ జిష్ణుదేవ్ ప్రసంగం**

హైదరాబాద్‌ప్రజావినికిడి, జనవరి 26,
సాంస్కృతిక వారసత్వంతో, ప్రజాస్వామ్య ఆచారాలతో తెలంగాణ ముందుకు వెళ్తుందని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ వ్యాఖ్యానించారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలు, తక్షణ అవసరాలను నెరవేర్చేందుకు ప్రభుత్వం పని చేస్తోందని పేర్కొన్నారు. దావోస్ ఒప్పందాలతో రాష్ట్రం ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తోందని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ వ్యాఖ్యానించారు. దావోస్ శిఖరాగ్ర సమావేశంలో కుదిరిన ఒప్పందాలు రూ.1,78,950 కోట్ల విలువైన పెట్టుబడులను తీసుకువచ్చాయని వెల్లడించారు.



# పదేళ్లు నేనే సిఎం

**అర్ధరాత్రి నుంచే రైతు భరోసా**

**భూమిలేని వ్యవసాయకూలీలకు రూ.12వేలతోఇందిరమ్మ ఆత్మీయ భరోసా**

**ప్రతి నిరుపేదకు ఇందిరమ్మఇళ్లు, రేషన్ కార్డు**

**త్వరలోసన్నబియ్యం పంపిణీ**

**నాకుఅండగా నా సోదరులుపనిచేస్తుంటే కళ్లలో నిప్పులుపోసుకుంటున్నారు**

**ప్రతిపక్షనేత అసెంబ్లీకి రాని దుస్థితి**

**బాధ్యతలేనప్పుడు కెసిఆర్‌కు ఆ పదవిఎందుకు?: సిఎం రేవంత్‌రెడ్డి**

**చంద్రవంచలో నాలుగుపథకాలు ప్రారంభం,లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ**

## బెదిరింపుల వల్ల వ్యవస్థకు విఘాతం..

**టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్..**

**కేంద్ర మంత్రి బండి సంజయ్ కు కాంగ్రెస్ హితవు..**

**ఏ పథకానికి ఏ పేరుకొట్టుకోవాలనేది ప్రభుత్వ అభీష్టం.. తెలంగాణలో బీఆర్ఎస్ పనైపోయింది..**

**స్థానిక ఎన్నికల్లో మెజార్టీ సీట్లు సాధిస్తాం.**



## నారీశక్తి కి ప్రాతినిధ్యం..

**సత్తా చాటిన సైన్యం కవాతు**

**వికసిత భారత్ ఇతివృత్తంగా ఢిల్లీలో గణతంత్ర వేడుకలు**

**ముఖ్య అతిథిగా విచ్చేసిన ఇండోనేషియా అధ్యక్షుడు**

**ఆకట్టుకున్న సాంస్కృతిక, నృత్యాలు, సైనిక ప్రదర్శనలు**

**కనువిందు చేసినరాష్ట్రాల, శాఖల శకటాలు**



2లో



## సీఎం చంద్రబాబు వినూత్న ప్రెస్ మీట్.. ఏఐతో లైవ్ కవరేజీ

**టెక్నాలజీ వాడకంలో సీఎం చంద్రబాబు ఎల్లప్పుడూ ముందంజలోనే**

**ఉండవల్లి నివాసంలో ఏఐ కెమెరాలతో ఏర్పాట్లు**

**సొంత ఖర్చుతో ఏర్పాట్లు చేయించిన మంత్రి నారా లోకేశ్**



2లో







# బ్రాండ్ ఏపీ తో పురోగతి వైపు..

- వైకాపా హయాంలో అంతా విధ్వంసం
- అందుకే ప్రజలు ఎన్డీయే పాలనను కోరుకున్నారు.
- 2047 నాటికి రూ.305 లక్షల కోట్లకు రాష్ట్ర ఆర్థికవ్యవస్థ
- గణతంత్ర దినోత్సవంలోగవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్
- ఏపీలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు ..
- విజయవాడలో జాతీయ జెండా ఎగురవేసిన గవర్నర్ నజీర్
- గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న
- సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్



ప్రజావినికిడి, జనవరి 26,
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా రిపబ్లిక్ డే వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. వాడ వాడలా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, విద్యాసంస్థల్లో జాతీయ జెండాలను ఎగురవేశారు. విజయవాడలోని ఇందిరా గాంధీ మున్సిపల్ మైదానంలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. కార్యక్రమంలో సీఎం చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ తదితరులు పాల్గొన్నారు

## ఇట్లయితే పథకాల అమలుకు 60 ఏండ్లయినా సరిపోదు

**మండలానికో ఊరు పేరిట అమలు ప్రజలను మోసగించడమే**

**ఎన్నికలప్పుడు ఊదరగొట్టి ఇప్పుడు నయవంచన**

**పథకాలు రాని గ్రామాల్లోప్రజా రణరంగమే అవుతుంది**

**బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌కెటిఆర్ హెచ్చరిక**



హైదరాబాద్‌ప్రజావినికిడి, జనవరి 26, రాష్ట్ర ప్రభుత్వం నాన్చి, నాన్చి కేవలం మండలానికి ఒక గ్రామంలోని పథకాలను ప్రారంభించడం పైన బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ మండిపడ్డారు.కాంగ్రెస్ పార్టీ అనేక గడువులు పెట్టి, వాయిదాల మీద వాయిదాలు పెట్టి, చివరికి రాష్ట్ర ప్రజలను మోసం చేసిన తీరు దుర్మార్గం అని మండిపడ్డారు. ఎన్నికల ముందు ప్రచారంలో కానీ, శనివారం సాయంత్రం వరకు కూడా ఏ రోజు కేవలం మండలానికి ఒక గ్రామంలోనే పథకాలను అమలు చేస్తామని ప్రభుత్వం చెప్పలేదని, తీరా ఆదివారం చేతకాని కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కో గ్రామంలో మాత్రమే పథకాలను ప్రారంభించి చేతులు దులుపుకుందని విమర్శించారు.ఇది ముమ్మాటికి యావత్ తెలంగాణ ప్రజలను మోసం చేయడమే అని పేర్కొన్నారు. ఈ స్పీడుతో ప్రభుత్వం పథకాలను అమలు చేసుకుంటూ పోతే 60 సంవత్సరాలైనా తెలంగాణలోని అన్ని గ్రామాల్లో ప్రభుత్వాలను అమలు చేయలేదని విమర్శించారు. ఈ మేరకు కెటిఆర్ కాంగ్రెస్ ప్రభుత్వానికి పలు ప్రశ్నలు సంధించారు. మండలానికి ఒక గ్రామంలోనే మీ కాంగ్రెస్ మ్యానిఫెస్టో పంచారా..?, మండలానికి ఒక గ్రామంలోనే కాంగ్రెస్ తన గ్యారెంటీ కార్డులను పంచిందా..? అని అడిగారు. ఎన్నికల ముందు కూడా ఇదే మాదిరిగా మండలానికి ఒక ఊరిలో ప్రచారం చేసి ఆ మేరకే హామీలు ఇచ్చి, ఆయా గ్రామాల్లోని ప్రజలను ఓట్లు వేయమని అడిగారా..? అని ప్రశ్నించారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక


# దావోస్ ఒప్పందాలతో మనవైపే ప్రపంచం చూపు

ఐటీ, పునరుత్పాదక ఇంధనం, ఔషధాలు, స్థిరమైన అభివృద్ధికి కేంద్రంగా తెలంగాణ ఖ్యాతిని పటిష్టం చేశాయని తెలిపారు. ఈ ప్రయత్నాలు 49,500 ఉద్యోగాలను సృష్టించి తెలంగాణ పారిశ్రామిక వృద్ధిని ముందుకు తీసుకెళతాయని ఆకాంక్షించారు. 76వ గణతంత్ర వేడుకల్లో భాగంగా ఆదివారం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ జాతీయ జెండాను ఆవిష్కరించారు.
అనంతరం పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వర్‌రావు, ఎంఎల్‌ఎలు, ఎంఎల్‌సి, సిఎస్ శాంతికుమారి, డిజిపి జితేందర్, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రసంగిస్తూ, డా.బి.ఆర్. అంబేడ్కర్ అధ్యక్షతన ఏర్పడిన రాజ్యాంగం దేశంలోని అన్ని వర్గాల అభివృద్ధికి మార్గం సుగమం చేసిందని పేర్కొన్నారు. భారతదేశ 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా, ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డికి, ఆయన మంత్రివర్గ సహచరులకు, శాంతిని ప్రేమించే, కష్టపడి పని చేసే తెలంగాణ ప్రజలకు, దేశ పౌరులందరికీ గవర్నర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ప్రజలకు అందుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించారు. వ్యవసాయం తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు వెన్నుముకగా నిలిచిందని అన్నారు. సమాజంలో వెనుకబడిన వర్గాల అభివృద్ధి కోసం ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వేను నిర్వహించిందని, సర్వే ఆధారంగా కొత్త విధానాలను ప్రభుత్వం రూపొందిస్తుందని స్పష్టం చేశారు. ఆదివారం నాలుగు పథకాలను ప్రారంభం చేసుకోవడం సంతోషంగా ఉందని వ్యాఖ్యానించారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకాలను ప్రభుత్వం ప్రజలకు అందిస్తోందని తెలిపారు. తెలంగాణ అభివృద్ధి దిశగా అడుగులు వేసే రాష్ట్రంగా తీర్చిదిద్దుదాం అని గవర్నర్ హామీ ఇచ్చారు.
తెలంగాణ వృద్ధికి మౌలిక సదుపాయాల అభివృద్ధి ఇప్పటికీ కీలకమైనదని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అభిప్రాయపడ్డారు. మెట్రో రైలు నెట్‌వర్క్ విస్తరణ స్థిరమైన పట్టణ రవాణాను నిర్ధారిస్తుందన్నారు. మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్టు మరో ప్రతిష్టాత్మక ప్రాజెక్టుగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఎలివేటెడ్ ఎక్స్‌ప్రెస్‌వేలు, ప్రాంతీయ రింగ్ రోడ్డు నిర్మాణం కనెక్టివిటీ రాష్ట్రాన్ని మరో స్థాయికి తీసుకెళతాయని చెప్పారు. వ్యాపారం, ఆవిష్కరణలకు అనుకూలమైన వాతావరణాన్ని పెంపొందించడం ద్వారా, రాష్ట్రం పారిశ్రామిక నైపుణ్యంలో అగ్రగామిగా మారడంతో పాటు, ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తూనే ఉందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం ఐటీ, ఫార్మా పరిశ్రమలలో జిసిసిఎస్ కేంద్రంగా మారిందన్నారు. తెలంగాణ భవిష్యత్తు కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన దార్శనికతను కూడా ప్రారంభిస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ 2025ను రూపొందించిందని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. ఇది రాష్ట్ర ప్రజలకు స్వచ్ఛమైన, నమ్మకమైన, సరసమైన విద్యుత్తును అందించడానికి ప్రయత్నిస్తూనే రాష్ట్రానికి ఇంధన భద్రతను నిర్ధారించడం లక్ష్యంగా పెట్టుకుందని పేర్కొన్నారు. ఇందులో ఫ్యూచర్ సిటీ అభివృద్ధి కూడా ఉందని తెలిపారు. ఇది తెలంగాణను సాంకేతికత, ఆవిష్కరణలకు ప్రపంచ కేంద్రంగా మార్చడమే లక్ష్యంగా పెట్టుకుందని చెప్పారు. నాల్గవ నగరంలో విశాలమైన 200 ఎకరాల్లో ప్రతిష్టాత్మకమైన ఏఐ నగరాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడటానికి ప్రజా ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. ప్రజా కవి అందె శ్రీ రాసిన ప్రసిద్ధ గీతం 'జయ జయహే తెలంగాణ జనని జయ కేతనం' గీతాన్ని రాష్ట్ర అధికారిక గీతంగా ప్రకటించబడిందని, తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్ర సచివాలయ ప్రాంగణంలో ప్రజా ప్రభుత్వం తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించిందని చెప్పారు. అలాగే గద్దర్, గూడ అంజయ్య, బండి యాదగిరి, డాక్టర్ అందెశ్రీ, గోరేటి వెంకన్న,జయరాజు, సుద్దాల అశోక్‌తేజ, ఎక్కా యాదగిరి రావు, పాశం యాదగిరిలను గౌరవించుకుని, వారికి రూ.కోటి నగదు బహుమతితోపాటు ఫ్యూచర్ సిటీలో 300 గజాల స్థలాన్ని ప్రభుత్వం కేటాయించినట్లు పేర్కొన్నారు.
తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు వ్యవసాయం వెన్నెముకగా ఉందని, ఈ ప్రభుత్వ హయాంలో గత ఏడాది వర్షాకాలంలో రికార్డు స్థాయిలో 1.59 కోట్ల టన్నుల వరి ఉత్పత్తితో దేశంలోనే అత్యధిక వరి ఉత్పత్తి కలిగిన రాష్ట్రంగా ఆవిర్భవించడంలో తెలంగాణ గొప్ప ఘనతను సాధించింది అని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉందని వెల్లడించారు. ఆర్థిక భారాలను తగ్గించడానికి 27 రోజుల్లోనే 2 లక్షల రూపాయల పంట రుణ మాఫీని అమలు చేసిందని స్పష్టం చేశారు. పంట రుణ మాఫీ ప్రయోజనం 25 లక్షల 35 వేల 934 మంది రైతులకు ప్రయోజనం చేకూరిందని పేర్కొన్నారు. రైతు భరోసాతో ఏటా ఎకరానికి రూ.12,000 పెంచిన ఆర్థిక సహాయం రైతులకు పెట్టుబడి పెట్టడానికి భరోసా ఇస్తుందన్నారు. తెలంగాణ యువత ఉజ్వల భవిష్యత్తుకు ప్రభుత్వం బాటలు వేస్తోందని గవర్నర్ అభిప్రాయపడ్డారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని స్థాపించడం ద్వారా ఆవిష్కరణలను ప్రోత్సహించడం, ప్రపంచ స్థాయి శిక్షణను అందించడం సాధ్యమవుతుందన్నారు. సివిల్ సర్వీసెస్ పరీక్షలకు హాజరయ్యే వారిని ప్రోత్సహించడానికి రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం పథకాన్ని ప్రవేశపెట్టిందని తెలిపారు. ఈ సంవత్సరం బిసిల సంక్షేమం కోసం రూ. 9200 కోట్లకు పైగా ప్రభుత్వం ఖర్చు చేస్తుందని చెప్పారు. సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రభుత్వం కీలక చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. మహిళలు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500 గ్యాస్ సిలిండర్, పేద కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా, ఆరోగ్యశ్రీ పరిమితి పెంపు, తెలంగాణ అంతర్జాతీయ పాఠశాల ఏర్పాటు మొదలైన ఆరు పరివర్తన హామీలను అమలు చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. సంక్షేమం, ఆహార భద్రత, గృహనిర్మాణం వంటి బహుళ రంగాలకు ప్రభుత్వం కృషి చేస్తోందని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ తెలిపారు. నిరాశ్రయులైన, అర్హత కలిగిన కుటుంబాలు ఇళ్ళు నిర్మించుకోవడానికి ప్రభుత్వం రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందజేస్తుందని పేర్కొన్నారు. 2024 –2025లో రూ.22,500 కోట్ల బడ్జెట్‌తో 4,50,000 ఇళ్లను నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు అందజేయాలని, రేషన్ కార్డులపై సన్నబియ్యం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ వెల్లడించారు. గణతంత్ర దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్న తరుణంలో రవీంద్రనాథ్ ఠాగూర్ చెప్పిన వ్యాఖ్యల నుంచి మనం స్ఫూర్తి పొందాలని గవర్నర్ అన్నారు. 'ఎక్కడైతే మనస్సు భయం లేకుండా ఉంటుందో, తల ఎత్తుకుని ఉండగలమో, ఎక్కడైతే స్వేచ్ఛగా జ్ఞానాన్ని సముపార్జించగలమో, నాలుగు గోడల మధ్య ప్రపంచం ముక్కలుగా విడిపోదో%ౌ%' అన్న స్ఫూర్తిని పొందాలని తెలిపారు. ఠాగూర్ చెప్పిన ఈ వ్యాఖ్యలు%ౌ% సమైక్య, సమ్మిళిత, ప్రగతిశీలమైన తెలంగాణ రాష్ట్ర దృక్పథాన్ని ప్రతిబింబిస్తున్నాయని పేర్కొన్నారు. ఇదే సందర్భంలో రాజ్యాంగం ప్రసాదించిన ప్రజాస్వామ్యం, స్వేచ్ఛ, సంక్షేమం, సమానత్వ విలువలకు మనం పునరంకితమవుదామని పిలుపునిచ్చారు.

# పదేళ్లు నేనే సిఎం

హైదరాబాద్/నారాయణపేట/ కోస్గి: ప్రజావినికిడి, జనవరి 26,
పదేళ్లు రాష్ట్రానికి తానే ముఖ్యమంత్రిగా ఉంటానని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఫామ్ హౌ స్‌లో ఉండి గడీలు కట్టుకొని పాలన చేస్తామంటే కుదరదని స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలో కెసిఆర్ కుటుంబానికే పదవులు దక్కాయి తప్ప మిగ తా వారెవరికీ దక్కలేదని విమర్శించారు. కేటీఆర్.. మీ ఇంట్లో అందరూ పదవులు తీసుకున్న రు.. ఏ పదవులు తీసుకోకుండా మా కుటుంబ స భ్యులు ప్రజల కోసం సేవ చేస్తున్నారు.. మా కు టుంబ స భ్యులు నాకు అండగా ఉంటే కళ్లలో ని ప్పులు పో సుకుంటున్నారు.. నేను నా కుటుంబం లో ఎవరికైనా పదవి ఇచ్చానా..?.మా కుటుంబ సభ్యులు ని స్వార్థంగా పనిచేస్తుంటే కేసీఆర్ కు టుంబం తప్పుపడుతుందోంది.. దోపిడికి మీలాగా మేం పోటీ పడం.. కష్టాల్లో ప్రజలకు తోడుగా నిలబడే నాయకత్వం మాది.. దోచుకునే నీతి మీది.. రాష్ట్రాన్ని దోచుకునేందుకు నా కుటుంబం లేదు అని అన్నా రు.
నియోజకవర్గం అభివృద్ధి కోసం సొంతంగా కోట్ల రూపాయల నిధులు ఖర్చు పెట్టానని పునరుద్ఘాటించారు. కొండంగల్ నియోజకవర్గం నుంచి నాలుగు పథకాలు రాష్ట్రానికి అం కితం ఇస్తున్నామన్నారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల పంపిణీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను ప్రభుత్వం ప్రారంభించింది. ఈ మేరకు నా రాయణపేట జిల్లా కోస్గి మండలం చంద్రవంచలో నిర్వహించిన కార్యక్రమంలో సిఎం రేవంత్ రెడ్డి నాలుగు పథకాలను ప్రారంభించారు. అనంతరం లబ్ధిదారులకు చెక్కులను అందచేశారు. ఇందిర మ్మ ఇళ్లకు సంబంధించిన రూ. 11.80 కోట్ల విలువైన చెక్కులను అందజేశారు. 734 మందికి రైతు భరోసా చెక్కులను రేవంత్ పంపిణీ చేశారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగించారు. గణతంత్ర దినోత్సవం రోజున 4 సంక్షేమ పథకాలు ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. సాగు ఖర్చులు పెరిగాయని రైతు భరోసా నిధులు పెంచామన్న రేవంత్ రెడ్డి ఏడాదికి ఎకరాకు రూ.12 వేల చొప్పున రైతు భరోసా ఇస్తామని పేర్కొన్నారు.
ఆదివారం కావడంతో రైతు భరోసా డబ్బు లు జమకావన్న ఆయన, అర్ధరాత్రి 12 దాటగానే రైతు ల ఖాతాల్లో రైతు భరోసా డబ్బులు జమవుతాయని వివరించారు. భూమి లేని వారిని కూడా ఆదుకోవాలని గతంలో కూలీలు అడిగారని, వారి కోసం ఇందిరమ్మ ఆత్మీయ భరోసాను తీసుకువచ్చామని రేవంత్ వివరించారు. కూలీ పనిచేసే పేదలకు ఆ పథకం కింద రూ.12 వేలు ఇస్తున్నామని తెలిపారు. దివంగత ప్రధాని మన్మోహన్ సింగ్ ఒక్క సంతకంతో దేశమంతటా రుణమాఫీ చేశారని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. రాష్ట్రంలో ఒకే విడతలో రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేశామని, అలా చేసిన రాష్ట్రం మరొకటి లేదని వివరించారు. 25.50 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.21 వేల కోట్లు జమ చేశామని రేవంత్ రెడ్డి తెలిపారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే ఎన్నో హామీలు నెరవేర్చామని రేవంత్ రెడ్డి వివరించారు. భూమికి విత్తనానికి ఉన్న అనుబంధం రైతుకు కాంగ్రెస్‌కు మధ్య ఉందని రేవంత్ రెడ్డి అభివర్ణించారు.
రైతులకు ఉచిత కరెంట్‌ను మొదట అమలు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం అని, దేశమంతటా రైతులకు రుణమాఫీ చేసింది కాంగ్రెస్ సర్కారేనని పేర్కొన్నారు. ఎన్నికల సందర్భంగాఇచ్చిన ఆరు గ్యారంటీ ల్లో భాగంగా రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీ య భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులను చంద్రవంచ గ్రామంలో ప్రారంభిస్తున్నామన్నారు. స్వాతం త్రం వచ్చిన నాటి నుంచి 2022 వరకు కొడంగల్‌నియోజకవర్గానికి జరగాల్సిన న్యాయం జరగలేదని అన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు ఎంతో కష్టపడి తనను ఎమ్మెల్యే గా ఎన్నుకుంటే సోనియా గాంధీ నన్ను రాష్ట్రానికి ముఖ్యమంత్రి గా నియమించారని, ముఖ్య మంత్రి అయ్యాక కొడంగల్ కు ఎక్కువ సమయం ఇవ్వలేకపోతున్నానన్నారు. గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి రైతులకు ఉచిత విద్యుత్ ఇవ్వడంతో పాటు విద్యుత్ బకాయిలను రద్దు చేశారని, యూపీఎ హయాంలో మన్మోహన్ సింగ్, సోనియా గాంధీ దేశ వ్యాప్తంగా72 వేల కోట్ల రైతు రుణమాఫీ చేశారన్నారు. ఆనాటి ప్రభుత్వం వ్యవసాయం అంటే దండుగ కాదు పండుగ అని నిరూపించారని, రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి చేసి చూపించామన్నారు. ఆగస్టు 15న 22.50 లక్షల రైతులకు21 వేల కోట్ల రుణమాఫీ చేసి వారిని రుణవిముక్తి చేశామని, మొదటి విడత రైతు భరోసాలో భాగంగా దాదాపు 7 వేల కోట్ల రూపాయలనురైతుల ఖాతాలో వేశామన్నారు.
దేశంలోనే ఏ రాష్ట్రం చేయని విధంగా మొదటి ఏడాదిలోనే 55,145 ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని, వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ తో పాటు 50 లక్షల పేదల ఇళ్లకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నామన్నారు. తెలంగాణలో 50 లక్షల కుటుంబాలకు 500 రూపాయలకే మహిళలకు గ్యాస్ సిలిండర్ ఇస్తున్నామని, 120 కోట్ల ఆడబిడ్డలు 13 నెలలుగా ఆర్టీసీ లోమహిళలకు ఉచిత బస్సు ప్రయాణం చేశారన్నారు. ఆడబిడ్డల ఉచిత ప్రయాణం కోసం ఇప్పటి వరకు ఆర్టీసీకి 4000 కోట్లు ప్రభుత్వం చెల్లించిదని చెప్పారు. పేదలను ఇంకా ఆదుకోవాల్సిన అవసరం ఉందని, గతంలో రైతు భరోసా సాయం రూ. 5000 ఉంటే ఈ సారి ఎకరానికి ఏడాదికి రూ.12 వేలకు పెంచామన్నారు. ప్రతి ఏడాది 20 వేల కోట్ల రూపాయలను 70 లక్షల మంది రైతులకు రైతు భరోసా కింద రైతులకు చెల్లిస్తామన్నారు. రాత్రి 12 గంటల తర్వాత ప్రతి రైతుకు ప్రతి ఎకరానికి ఆరు వేల రూపాయల రైతు భరోసా సొమ్ము పడుతుందన్నారు. రాష్ట్రంలోని లక్షలాది రైతులను ఆదుకోవడం కోసం చంద్రవంచ గ్రామం నుంచి రైతు భరోసా ను ప్రారంభిస్తున్నామని, నా పాదయాత్రలో అనేక మంది భూమి లేని పేదలు తమకు సాయంఅందించాలని కోరారని తెలిపారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద భూమి లేని పేదలకు ప్రతి యేడాది 12 వేల రూపాయలను చెల్లిస్తామని, 10 లక్షల కుటుంబాలకు ఈ కార్యక్రమం ద్వారా ఆదుకుంటామన్నారు. రాత్రి 12 గంటల తర్వాత వారి ఖాతాల్లో డబ్బులు పడతాయన్నారు.

కొడంగల్‌లో 3,500 ఇందిరమ్మ ఇళ్లు

ఇందిరమ్మ ఇళ్లు అనగానే వైఎస్ రాజశేఖర్ రెడ్డి గుర్తుకు వస్తారని, 2004 నుంచి 2014 వరకు పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చామని, ఒక్క కొడంగల్ లో 34 వేల ఇళ్లు పేదలకు ఇప్పించగలిగామన్నారు. కొడంగల్ కు పెద్ద ఎత్తున ఇళ్ల కేటాయింపు పైన కేసీఆర్ కు కడుపు మండి సీబీసీఐడీ విచారణ వేశారని, కేసీఆర్ హయాంలో ఎవరికి డబుల్ బెడ్రూం ఇళ్లు ఇవ్వలేదని ఆరోపించారు. మార్చి 31 వరకు కొడంగల్ నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వబోతున్నామని, కొడంగల్ లో ప్రతి పేదవాడిని ఇంటిని వాడిని చేసే బాధ్యత మీ సోదరుడి గా తీసుకుంటానన్నారు. వచ్చే నాలుగేళ్లలో 15 నుంచి 20 వేల ఇళ్లు కొడంగల్ లో ఇస్తామని, 80 వేల పుస్తకాలు చదివిన మేధావి కేసీఆర్ కు, అమెరికాలో చదివి వచ్చిన కేటీఆర్ కు కనీసం పేదలకు రేషన్ కార్డుఇవ్వాలన్న జానం లేదని విమర్శించారు. రాష్ట్రంలో కొత్తగా 40 లక్షల కుటుంబాలకు రేషన్ కార్డులు ఇవ్వాలని నిర్ణయించామని, రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి సన్నబియ్యం ఇస్తామన్నారు. రేషన్ కార్డు పేదవాడి గుర్తింపు అని, గత పదేళ్ల గాకొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదన్నారు.
గ్రామ సభ లు పెట్టి అర్హుల నుంచి దరఖాస్తులు తీసుకున్నామని, గత పదేళ్లలో ఎప్పుడైనా గ్రామాల్లో అధికారులనుచూశారా అని సీఎం ప్రశ్నించారు. ప్రజలకు జవాబు దారీతనంగా ఉండాలనే అధికారులను గ్రామాలకు పంపించామని, ప్రజల దగ్గరకే ఈ రోజు ముఖ్యమంత్రి స్వయంగా వచ్చారన్నారు. ప్రజలే రాజులు, పాలకులు..తమ ప్రభుత్వంలో ముఖ్యమంత్రైనా , మంత్రి అయినా ప్రజల దగ్గరకే వెళ్లాలన్న మార్పు తీసుకువచ్చామని చెప్పారు. గ్రామ సభల్లో అక్కడక్కడ గందరగోళం సృష్టిస్తున్నారని, కొంతమందిని ఉసిగొల్పి చిల్లర మల్లరపంచాయతీలు పెడుతున్నారని, ప్రజలకు జవాబుదారీగా ఉంటాం..వారి ప్రశ్నలకు సమాధానం ఇస్తామన్నారు. చెప్పింది చేసి చూపిస్తామని, కాశేశ్వరం కూలిపోయినా ఒక కోటి యాభై ఆరు లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని పండించామని, సన్నవడ్ల కు క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ ఇచ్చామన్నారు. పదేళ్లు అయినా పాలమూరు రంగారెడ్డి పూర్తి కాలేదని, కొడంగల్,నారాయణపేట ఎత్తిపోతల పథకం మొదలు కాలేదన్నారు. కృష్ణా జలాలను కొడంగల్ తీసుకురావడానికి ప్రయత్నిస్తుంటే కాళ్ల లో కట్టె పెడుతున్నారని, గత పాలకులు ఫామ్ హౌస్ లు, వాళ్ల సంపాదన తప్ప ప్రజల గురించి పట్టించుకోలేదన్నారు. జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులు పూర్తయితే వారి మనుగడ ఉండదని అడ్డు పడుతున్నారన్నారు.

# నారీశక్తికి ప్రాతినిధ్యం..

న్యూఢిల్లీ ప్రజావినికిడి, జనవరి 26,
దేశ, విదేశాల్లో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. దేశ రాజధాని న్యూఢిల్లీలోని కర్తవ్యపథ్‌లో వికసిత్ భారత్ ఇతివృత్తంగా జరిగిన వేడుకలు దేశ సైనిక శక్తిని, సాంస్కృతిక వారసత్వాన్ని, వివిధ రంగాల్లో సాధించిన ప్రగతిని చాటి చెప్పాయి. ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియా ంతో ముఖ్య అతిథిగా విచ్చేశారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తొలుత జాతీయజెండాను ఆవి ష్కరించి పరేడ్‌లో పాల్గొన్న త్రివిధ దళాల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. %వివిధ ప్రాంతాలకు చెందిన 5 వేల మంది జానపద కళాకారులు తొలిసారిగా వివిధ రాష్ట్రాల సంస్కృతులను ప్రతిబింబించే 45 రకాల నృత్యరీతులను ప్రదర్శించారు. సంగీత నాటక అకాడమీ ఆధ్వర్యంలో 'జయతే జయ మహా భారతం' పేరిట ప్రదర్శించిన 11 నిమిషాల సాంస్కృతిక ప్రదర్శన ఆహూతులను ఆకట్టుకుంది. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన శకటం ఏటికొప్పాక చెక్క బొమ్మల తయారీని వివరించింది. యూపీ శకటం మహా కుంభ మేళా జరిగే విధానాన్ని ఆవిష్కరించింది. మొత్తం 31 శకటాలు మనగొప్పదనాన్ని చాటిచెప్పాయి. మన రక్షణ వ్యవస్థ పాటవాన్ని చాటే బ్రహ్మోస్, పినాక, ఆకాశ్ వంటి అత్యాధునిక క్షిపణులు, రాకెట్లను భారత సైన్యం ప్రదర్శించింది. భారత త్రివిధ దళాలు సంయుక్తంగా ఒక శకటాన్ని ప్రదర్శించాయి. 'సశక్త్ ఔర్ సురక్షిత్ భారత్' థీమ్‌తో దీనిని తయారు చేశారు. చరిత్రలో తొలిసారిగా 100 మంది మహిళలు శంఖం, నాదస్వరం వంటి సంప్రదాయ సంగీత వాయిద్యాలతో పరేడ్ నిర్వహించారు. ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్‌లో నారీ శక్తికి ప్రాతినిధ్యం వహిస్తూ మహిళా అధికారులు పాల్గొన్నారు. డీఆర్‌డీవో నిర్వహించిన కవాతుకు మహిళా శాస్త్రవేత్త సునీతా జెనా నాయకత్వం వహించారు. సీఆర్‌పీఎఫ్‌కు చెందిన 148 మంది మహిళలు, ఆర్పీఎఫ్ బృందం పరేడ్‌లొ పాల్గొన్నాయి. ట్కరాష్ట్రపతి ముర్ముకు వందనం సమర్పించిన తొలి మహిళా అధికారిగా కెప్టెన్ డింపిల్ సింగ్ భాటి ప్రపంచ రికార్డు నెలకొల్పారు.
ఇండోనేషియన్ అధ్యక్షుడు ప్రబొవో సుబియాంతో ఆదివారం ఢిల్లీలోని ఘనమైన కర్తవ్య పథ్‌లో భారత 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను తిలకించారు. గడచిన ఏడు దశాబ్దాల్లో దేశంలో భారీ ఉత్సవానికి ఆయనతో పాటు కొంత మంది ప్రపంచ నేతలు హాజరయ్యారు. ఇండోనేషియా తొలి అధ్యక్షుడు సుకర్ణో తరువాత 75 ఏళ్లకు ఈ భారీ పరేడ్‌కు సుబియాంతో హాజరయ్యారు. సుకర్ణో 1950లో భారత తొలి గణతంత్ర దినోత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా సుబియాంతో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర మంత్రివర్గ సభ్యులు, కొంత మంది ఇతర ప్రముఖులతో పాటు దేశ రాజధానిలో కీలకమైన కర్తవ్య పథ్‌లో మహోన్నత మిలిటరీ పరేడ్‌ను, సాంస్కృతిక ప్రదర్శనలను వీక్షించారు.
ఇండోనేషియా విదేశాంగ శాఖ మాజీ మంత్రి సుబియాంతో భారత గణతంత్ర దినోత్సవ వేడుకలకు హాజరైన నాలుగవ ఇండోనేషియా అధ్యక్షుడు. ఆరుగురు క్యాబినెట్ మంత్రులు, సీనియర్ అధికారులు, అతిపెద్ద వాణిజ్య బృందంతో కలసి ఇండోనేషియా అధ్యక్షుడు నాలుగు రోజుల అధికార పర్యటనపై గురువారం రాత్రి భారత్‌కు చేరుకున్నారు. ఇండోనేషియా నుంచి 352 మంది సభ్యుల కవాతు, బ్యాండ్ బృందం కూడా గణతంత్ర దినోత్సవ పరేడ్‌లో పాల్గొన్నది. విదేశాల్లో ఒక జాతీయ దినోత్సవ పరేడ్‌లో ఒక ఇండోనేషియా బృందం పాల్గొనడం ఇదే ప్రథమం. భారత్‌కు బయలుదేరే ముందు జకార్తాలో ఇండోనేషియన్ మిలిటరీ బృందం రిహార్సల్స్‌లో సుబియాంతో ప్రత్యేక ఆసక్తి కనబరచినట్లు తెలుస్తోంది. సుబియాంతో శనివారం ప్రధాని మోడీతో విస్తృత స్థాయిలో చర్చలు జరిపారు. ఉభయ దేశాల మధ్య రక్షణ సహకారం విస్తరణపై దృష్టితో ఆ చర్చలు సాగాయి. కాగా, పరేడ్‌లో భారత్ తన సైనిక పటిమను ప్రదర్శించింది. దిగ్గజ కవాతు బృందాలు, క్షిపణులు, దేశీయ ఆయుధ వ్యవస్థలను పరేడ్‌లో ప్రదర్శించడమైంది. ప్రతి సంవత్సరం భారత్ తన గణతంత్ర దినోత్సవ వేడుకలు ప్రపంచ నేతలను ఆహ్వానిస్తుంటుంది. నిరుడు ఫ్రెంచ్ అధ్యక్షుడు ఎమ్మాన్యుయెల్ మాక్రాన్ గణతంత్ర దినోత్సవానికి ముఖ్య అతిథి కాగా, 2023లో ఈజిప్ట్ అధ్యక్షుడు అబ్దెల్ ఫతాహ్ ఎల్ సిసి ఆ పరేడ్‌కు హాజరయ్యారు. కొవిడ్ 19 మహమ్మారి దృష్ట్యా 2021, 2022 సంవత్సరాల్లో గణతంత్ర దినోత్సవంలో ముఖ్య అతిథి ఎవరూ లేరు.

# సీఎం చంద్రబాబు వినూత్న ప్రెస్ మీట్.. ఏఐతో లైవ్ కవరేజీ

హైదరాబాద్‌ప్రజావినికిడి, జనవరి 26,
అత్యాధునిక సాంకేతికత వినియోగంలో ఎల్లప్పుడూ ముందుండే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు తాజాగా మరో కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టారు. తొలిసారి కెమెరామెన్లు, వీడియోగ్రాఫర్లు లేకుండానే ఏఐ వ్యవస్థతో ప్రెస్ మీట్ నిర్వహించారు. కృత్రిమ మేధ సాయంతో ప్రెస్ మీట్ ను లైవ్ కవరేజీ అందించారు. దీనికోసం ఉండవల్లిలోని తన నివాసంలో ఏఐ వ్యవస్థను ఏర్పాటు చేశారు. ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం కావడంతో ప్రభుత్వ నిధులతో ఏర్పాటు చేసే అవకాశం ఉన్నప్పటికీ మంత్రి నారా లోకేశ్ అంగీకరించలేదు. సొంత నిధులు వెచ్చించి లోకేశ్ స్వయంగా ఈ ఏర్పాట్లు చేయించారు. సమావేశ మందిరంలో నాలుగు కెమెరాలతో మల్టీవీడియో కెమెరా వ్యవస్థను ఏర్పాటు చేశారు. హాల్ లోకి ఎంటరైన సీఎం చంద్రబాబు.. ఇందులోని ఓ కెమెరాకు సూచనలు ఇవ్వడంతో లైవ్ ప్రారంభమైంది. చంద్రబాబు దావోస్ పర్యటన విశేషాలు చెబుతుండగా.. సీఎంను కేంద్రంగా చేసుకుని, ఆయన సెంటర్ ఫ్రేమ్ లో ఉండేలా సర్దుబాట్లు చేసుకుంటూ ఏఐ వ్యవస్థ వీడియో ఔట్‌పుట్ ఇచ్చింది. కాగా, ప్రెస్ మీట్ లైవ్ కవరేజీకి దాదాపు 8 మంది కెమెరామన్లు, సిబ్బంది అవసరం.. అయితే, ఏఐ వ్యవస్థ ద్వారా ఒక్కరితోనే ఈ పనంతా చక్కబెట్టవచ్చు. దీంతో ప్రెస్ మీట్ జరుగుతున్న హాల్ లో వీడియోగ్రాఫర్ల హడావుడి, అనవసర గందరగోళం తప్పుతుంది.

### మీరు ఖాన్ పేట గ్రామంలో 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా

## ఓం ప్రగతి పరస్పర సహకార సంఘం సభ్యురాలు కాకి పద్మ జెండా ఆవిష్కరణ..




ప్రజావినికిడి,(మీర్ కన్ పేట): మీరు ఖాన్ పేట గ్రామంలో 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఓం ప్రగతి పరస్పర సహకార సంఘం సభ్యురాలు కాకి పద్మ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కంబాలపల్లి పుష్పమ్మ,పలస నిఖిత. మడుగుల భార్గవి,కాకి మంజుల,పెద్ద మోని వై దేవి. వెంకటమ్మ జ్యోతి చంద్రశేఖర్,సుధాకర్ రెడ్డి,కాకి నరసింహ ముదిరాజ్,కర్ని వెంకటేష్ బొమ్మరాజు రాములు,కాకి వెంకటేష్ కొర్ని జంగయ్య కాకి లక్ష్మయ్య సత్తయ్య గండు నరసింహ బిక్షపతి ఆలూరి కృష్ణయ్య నోముల యాదయ్య కృష్ణ గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## బాటసింగారం గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు భోజనం చేసేందుకు విశాలమైన అరుగు కట్టించిన మాజీ ఉప సర్పంచ్ షాలం ఖాన్..





ప్రజావినికిడి,(బాటసింగారం): బాటసింగారంగ్రామంలో ప్రాథమిక పాఠశాల ఆవరణంలో పాఠశాల విద్యార్థులు భోజనం చేసేందుకు విశాలమైన అరుగు కట్టించిన బాటసింగారం గ్రామ మాజీ ఉప సర్పంచ్ శ్రీ షాలం ఖాన్ అనంతరం ఆయన మాట్లాడుతూ, 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు భోజనం చేసేటప్పుడు విశాలమైన అరుగు కట్టించాలని నాకు తోచిన సహాయం ఈ పాఠశాల విద్యార్థులకు చేస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు అధికారులు నాయకులు తదిరులు పాల్గొన్నారు.

### రాజ్యాంగం కల్పించిన హక్కులతో పాటు

# బాధ్యతలను నిర్వర్తించాలి..

**వికసిత్ భారత్ లో అందరూ భాగస్వాములు కండి..**
**బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వివేకానంద కళాశాల కరస్పండెంట్ నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి..**
**షాద్ నగర్ పట్టణంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు..**






ప్రజావినికిడి,(షాద్ నగర్): 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారంరోజు షాద్ నగర్ పట్టణంలో బిజెపి కార్యాలయం దగ్గర అలాగే ఎబి కాంప్లెక్స్,శ్రీనివాస కాలనీ,ఎంపీడీవో ఆఫీస్,సిఎస్ కె లో పార్టీ కార్యాలయం దగ్గర అదేవిదంగా వివేకానంద కళాశాలలలో నిర్వహించిన జాతీయ జండా ఆవిష్కరణ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి అందె బాబయ్య,పాలమూరు విష్ణు వర్ధన్ రెడ్డి పాల్గొన్నారు. వారితో పాటు ప్యాట అశోక్,వంశీ కృష్ణ,చెట్ల వెంకటేష్,మల్చలం మురళి తదితరులు పాల్గొన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా వివేకానందకళాశాలలో విద్యార్థులను ఉద్దేశించి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, గణతంత్ర దినోత్సవం కేవలం వేడుకలకు మాత్రమే కాదు. మన రాజ్యాంగంలో పొందుపరిచిన విలువలను గుర్తుచేస్తుందని,ఈ రోజున భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజని అన్నారు.

ప్రతి పౌరుడికి ప్రాథమిక హక్కులతో సాధికారత కల్పిస్తుందని,ఇది మనమందరం గర్వించాల్సిన, గౌరవించవలసిన దినమని అన్నారు. స్వాతంత్ర్యం కోసం పోరాడి మన ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాది వేసిన మన స్వాతంత్ర్య సమరయోధుల కృషిని గుర్తించడం కోసం మనలో ప్రతి ఒక్కరి బాధ్యతను ప్రతిబింబించండని, దేశం శాంతి, సమానత్వం, న్యాయంతో అభివృద్ధి చెందుతూనే ఉందని అన్నారు. భారత దేశం గొప్ప ఆధ్యాత్మికమైన దేశమని,ప్రపంచానికి జ్ఞానం ఇచ్చినటువంటి గొప్ప దేశం భారతదేశమని అన్నారు.

ముఖ్యంగా యువత రాజ్యాంగం కల్పించిన హక్కులతో పాటు బాధ్యతలను కూడా సక్రమంగా నిర్వర్తించాలని సూచించారు.

2047 వరకు అభివృద్ధి చెందిన భారత్ లో యువత భాగస్వాములు కావాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో వివేకానంద కళాశాల డైరెక్టర్ వాడకట్టు విజయ్ కుమార్,సత్యనారాయణ,మోహన్ సింగ్,ఇస్నాతి శ్రీనివాస్,లష్కర్ నాయక్,మఠం ఋషికేష్,జె నర్సింహా,మల్చలం రాముగజ్జల ప్రవీణ్,సాయి గౌడ్ ,గట్టోజు విజయ్,విజయ్,్ర శీనాథ్, సుధాకరప్ప,కుడుముల బాల్రాజ్,రంగన్న,బాల్ రెడ్డి,రవి నాయక్,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగం అత్యంత పవిత్రమైనది

**: అర్బన్ జిల్లా బిజెపి అధ్యక్షులు సామ రంగారెడ్డి..**
**ఎరుకల మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు..**




ప్రజావినికిడి, (ఎల్బీనగర్):జనవరి 26, భారత ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం జనవరి 26,2015 నాడు తొలిసారి దేశ వ్యాప్తంగా రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించడం జరిగింది. అప్పటినుండి ప్రతి సంవత్సరం రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నాము. కావున ఆదివారం రోజు గణతంత్ర దినోత్సవం సందర్భంగా హస్తినాపురం డివిజన్ జెడ్పి రోడ్డు ఆర్ఎస్ఎస్ జంక్షన్ లో డివిజన్ అధ్యక్షులు ఎరుకల మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జాతీయ జెండాను రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించడం జరిగింది అర్బన్ జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి. ఈసందర్బంగా మాట్లాడుతూ, దేశంలోని ప్రతి పౌరుడికి రాజ్యాంగం అత్యంత పవిత్రమైనది సర్వోన్నతమైనది అని అన్నారు. రాజ్యాంగం వర్తమానానికి అదేవిధంగా భవిష్యత్తుకు మార్గదర్శి అన్నారు. డా బి.ఆర్ అంబెద్కర్ సేవలను గౌరవించేందుకు , ఆయన వారసత్వాన్ని భవిష్యత్తు తరాలకు అందించేందుకు ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో బీజేపీ కృషి చేస్తుందని తెలిపారు. అనంతరం రాజ్యాంగంలోని ప్రవేశికను అందరు కలిసి చదివారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మాధవరెడ్డి రాజేంద్రప్రసాద్ గౌని వెంకటేష్ గౌడ్,గజ్జల రాజు గౌడ్,కంది శ్రీనివాస్ రెడ్డి, రాజశేఖర్,ప్రభాకర్ రెడ్డి,సోమిరెడ్డి,శశిధర్ రెడ్డి,మునీల్ నాయక్, శేఖర్ గౌడ్,అమర్నాథ్ రెడ్డి,జీవన్ రెడ్డి,కాంత రెడ్డి,రాజవర్ధన్ రెడ్డి, కిరణ్ రెడ్డి,చందు, సాయి కృష్ణారెడ్డి,రాజు గౌడ్,తిరుపతి రెడ్డి, బాలాజీ,నేపాల్ రెడ్డి, సత్యనారాయణ, కిరణ్ కుమార్,పవన్ కుమార్,గోవర్ధన్ యాదవ్,నరసింహ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## జెండా ఆవిష్కరణ చేసిన చైతన్యపురి డివిజన్ బిఆర్ఎస్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి..







ప్రజా వినికిడి, (చైతన్యపురి):గణతంత్ర దినోత్సవ సందర్బంగా ఫణిగిరి కాలనీ ఆదర్శ ఫౌండేషన్ అనాధశ్రమంలో చైతన్యపురి డివిజన్ బిఆర్ఎస్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి జెండావిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ఇంచార్జులు ఫాతిమా , ప్రదీప్ మరియు నాయకులు అజయ్,నరేందర్ రెడ్డి,సంతోష్ యాదవ్, జలంధర్,నరేష్, నవీన్,శ్రీధర్,డేవిడ్, సమీర్,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## జెండా ఆవిష్కరణ చేసిన చైతన్యపురి డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు తోట మహేష్ యాదవ్..





ప్రజావినికిడి,(ఎల్బీనగర్): చైతన్యపురి డివిజన్ లో తోట మహేష్ యాదవ్ అధ్యర్యంలో గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని జెండా పండుగ కార్యక్రమానికి విచ్చేసి జాతీయ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. బాబు కాంప్లెక్స్ %శ% రోడ్ తెలంగాణ ప్రభుత్వం షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ బాలికల కళాశాల వసతి గృహం హనుమాన్ నగర్ న్యూ దిల్ సూక్ నగర్ కాలనీ ఫణిగిరి కాలనీ ఆటో డ్రైవర్ యూనియన్ వారి ఆధ్వర్యంలో కొత్తపేట ప్రభుత్వ పాఠశాలఎల్బీనగర్ ఎక్స్ రోడ్ ప్రభాత్ నగర్ కమిటీ హాల్ లో అలాగే పలుచోట్లో జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు. ఆటో యూనియన్ సభ్యులు. అలాగే కాలనీ అధ్యక్షులు సీనియర్ సిటిజన్స్ తదితరులు పాల్గొన్నారు.

### షాద్ నగర్ మున్సిపల్ అభివృద్ధిలో

# చైర్మన్ కౌన్సిలర్ల పాత్ర వెలకట్టలేనిది..

**పదవి విరమణ సందర్భంగా చైర్మన్..కౌన్సిలర్స్..కో ఆప్షన్ మెంబెర్స్ ని సన్మానించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి..**
**చైర్మన్ కౌన్సిలర్లను సన్మానించిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్న పలు పార్టీల నాయకులు**




ప్రజావినికిడి,(షాద్ నగర్):షాద్ నగర్ మున్సిపల్ అభివృద్ధిలో చైర్మన్ మరియు కౌన్సిలర్ల పాత్ర వెలకట్టలేనిదని ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం షాద్ నగర్ మున్సిపల్ కార్యాలయా వరణలో పదవి విరమణ పొందుతున్న కౌన్సిలర్లను సన్మానించిన అనంతరం మాట్లాడారు. గడిచిన ఐదేళ్లలో పట్టణంలోని అన్ని కాలనీలు అభివృద్ధి చేసేందును మీ వంతుగా కృషి చేశారని,మీ పనితీరు ఆదర్శనీయమని కొనియాడారు. రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. ఈసందర్భంగా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్,కొత్తూరు జడ్పిటిసి శ్రీలత, సత్యనారాయణ,పలు పార్టీ నాయకులు నాగిళ్ల గోపాల్ గుప్తా,అందె బాబాయ్య చైర్మన్,కౌన్సిలర్స్,కో ఆప్షన్ మెంబెర్స్ ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్ కౌన్సిలర్స్ ఈశ్వర్ రాజు,శ్రీనివాస్ గౌడ్, కానుగ అనంతయ్య,బచ్చల నర్సిములు,జిటి శ్రీనివాస్,ఈగ వెంకట్ రెంరెడ్డి,కొందుటి మహేశ్వరి, శాంతమ్మ, చెట్ల పావని నర్సిములు, ఆరిపా బేగం,ప్రేమలత యుగేందర్, మానస యాదగిరి, పిల్లి శారదాశేఖర్, జూపల్లి కౌసల్య శంకర్,అగ్గనూరి విశాల,మాధురి నందకిషోర్, నడికుడ సరిత యాదగిరి,యండి సర్వర్ ఫషా,పులిమామిడి లత్రశ్రీ, క్రిష్ణ వేణి,ఆకుల చంద్రకళ,కో ఆప్షన్ మెంబెర్స్,శారాజ్ బేగం,ఎం.ఎస్ పద్మ మరియు బిఆర్ఎస్ నాయకులు బివిస్ సుధీర్,అడ్డు ఎజాజ్,దినేష్ సాగర్, శివా చారి,కాటా సుదీర్,గుట్ట రాజు తదితరులు పాల్గొన్నారు.

# 33 జిల్లాలలో కన్స్యూమర్ అభ్యర్థుల ఎంపిక..



ప్రజావినికిడి, (ముషీరాబాద్): రాష్ట్రంలోనే 33 జిల్లాలలో కన్స్యూమర్ అభ్యర్థులను త్వరలో ఎంపిక చేసుకోవడం జరుగుతుందని ఎన్ ఎఫ్ హెచ్ఆర్ సి రాష్ట్ర అధ్యక్షులు సోమ రామ్మోహన్ గుప్త అన్నారు. హైదరాబాదులోని ఎన్ఎఫ్ హెచ్ఆర్ సి రాష్ట్ర కార్యాలయంలో ఏసీపీ వి.జైపాల్ రెడ్డి సిఐ అనుదీప్,ద నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ జాతీయ చైర్మన్ సాయి రమేష్ గౌడ్ ముఖ్య అతిథులుగా విచ్చేసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రామ్మోహన్ గుప్త, సాయి రమేష్ గౌడ్ మాట్లాడుతూ,ఆల్ ఇండియాలో మొత్తం 2 లక్షల ఆర్గనైజేషన్లు ఉంటే అందులో ద నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ 5వ స్థానంలో ఉండడం ఎంతో గర్వించదగ్గ విషయమన్నారు. రాష్ట్రంలోని ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ఒక సభ్యుని ఎన్నుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు.అంతే కాకుండాప్రతి జిల్లాలోనూ 15 మంది చొప్పున కన్స్యూమర్ ఫోరం సభ్యులను ఓ అడ్వకేట్ ను కూడా నియమించడం జరుగుతుందని తెలిపారు. ప్రజలందరికీ కన్స్యూమర్ ఫారం కోసం తెలియ పరచడమే తమ లక్ష్య సాధనమని అన్నారు. దేశంలో ఐదో స్థానంలో ఉన్న కన్స్యూమర్ ఫారం రెండేళ్లలో అందరి సహాయ సహకారంతో మొదటి స్థానంలో నిలిచేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో ఎన్ ఎఫ్ హెచ్ఆర్ సి రాష్ట్ర అధ్యక్షులు, కార్యదర్శులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు..

**జాతీయ జెండాను ఆవిష్కరించిన కౌన్సిలర్ పులిమామిడి లతాశ్రీ శ్రీశైలం గౌడ్..**



ప్రజావినికిడి,(షాద్ నగర్): 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని షాద్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని సోలిపూర్ చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయస్వామి దేవాలయ ఆవరణలో గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఆరవ వార్డు కౌన్సిలర్ పులిమామిడి లతాశ్రీ శ్రీశైలం గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై భారతమాత చిత్రపటానికి పూలమాలలు వేసి, జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,మన దేశం కోసం తమ ప్రాణాలను త్యాగం చేసిన అమరవీరులను కొనియాడారు వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో దేవాలయ అర్చకులు రాఘవేంద్ర చార్య, ప్రదీప్,సునీల్,శంకర్ గౌడ్,శ్రీనివాస్ రెడ్డి, సుప్ప కృష్ణయ్య, యాదగిరి,గోరియా నాయక్,మాజీ వార్డు సభ్యులు సింగపాగ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఈశ్వర్ కాలనీ లో గణతంత్ర దినోత్సవ వేడుకలు..

**7వ వార్డు ఈశ్వర్ కాలనీలో జాతీయ జెండాను ఆవిష్కరించిన రిటైర్మెంట్ హెల్త్ ఆపిసర్ తిరుపతయ్య.. గణతంత్ర దినోత్సవ వేడుకలకు కాలనీవాసులు హాజరు..**




ప్రజావినికిడి,(షాద్ నగర్):షాద్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డు ఈశ్వర్ కాలని జి పి ఆర్ పార్క్ లో మంచి రేవుల అశోక్ ఆధ్వర్యంలో 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం రోజున ఘనంగా జరిగాయి.ఈశ్వర కాలనీ అలాగే అనుబంధ కాలనీ ప్రజలందరికి 76 గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన మంచి రేవుల అశోక్,భారత పౌరులుగా ప్రతి ఒక్కరూ రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా ప్రజాస్వామ్య పరిరక్షణే ధ్యేయంగా నడుచుకివాలని ఆకాంక్షిస్తూ దేశ ప్రజలందరికి 76 వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన రిటైర్మెంట్ హెల్త్ ఆపిసర్ తిరుపతయ్య ఈ కార్యక్రమంలో స్కాలర్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు విద్యార్థినిలు ఈశ్వర్ కాలనీ అనుబంధ కాలనీల ప్రజలందరూ కాలనీ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమ సంఘం

# ఫరూక్ నగర్ మండల కమిటీ ఎన్నిక

**ఎన్నికైన నూతన కమిటీ కి నియామక పత్రం అందజేసిన డివిజన్ అధ్యక్షులు పంది వెంకట్రామిరెడ్డి**



ప్రజావినికిడి, (ఎల్బీనగర్):జనవరి 26,తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమ సంఘం ఫరూక్ నగర్ మండల కమిటీ నీ ఏకగ్రీవంగా ఎన్నుకోవటం జరిగింది. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షులు పంది వెంకట్రామిరెడ్డి అధ్యక్షతన షాద్ నగర్ రెడ్డి సంఘం హాల్ లో మండల సమావేశం నిర్వహించి పాత 26 గ్రామాల ఉద్యమ కారుల ను గుర్తించి ఏకగ్రీవంగా అందరి ఆమోదంతో ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షులు మాట్లాడుతూ... తెలంగాణ మలిదశ ఉద్యమంలో కీలకంగా పనిచేసిన ఉద్యమ కారులను గుర్తించాలని, గ్రామాల వారీగా వారి వివరాలు నమోదు చేయాలని నూతన కమిటీ కి సూచించారు. నిజమైన ఉద్యమ కారులను గౌరవించే విధంగా కమిటీ నీ ఏర్పాటు చేసుకోవడం ఆనంద దాయకం అన్నారు.. అనంతరం ఎన్నికైన మండల కమిటీ సభ్యులకు నియామక పత్రాలు అందజేశారు.**నూతన కమిటీ:**మండల అధ్యక్షులు: దొడ్డి రవీందర్, గౌరవ అధ్యక్షులు: బాలు నాయక్, సలహా దారులు: వహీద్ ఘోరి, ఉపాధ్యక్షులు: మహిపాల్ గౌడ్,ఎల్లీజీ, సంతోష్ గౌడ్, పాముల బాలరాజు, ప్రధాన కార్యదర్శి: తుపాకుల రవికుమార్, సహాయ కార్యదర్శి: సునీల్ రెడ్డి, ప్రవీణ్, రవికుమార్ గౌడ్, శేఖర్, కార్య నిర్వాహక కార్యదర్శి: అశోక్ రెడ్డి, కోశాధికారి: చంద్రశేఖర్ ,ఉప కోశాధికారి:మాచారం మాసయ్య, కమిటీ సభ్యులుగా:మామిడి పల్లి శ్రీను,క్రాంతి, సురేష్ యాదవ్, అంజయ్య యాదవ్, హనుమంతు రెడ్డి, రవి, శివ, కాకాజుల మల్లేష్, శ్రీనివాస్ గౌడ్, ఎం సలీం లు ఎన్నికైనారు.ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు కళ్లెం నరసింహారెడ్డి, పినపాక ప్రభాకర్, మొహ్మద్ సిరాజ్, జంగారీ నరసింహ, జాంగారి రవి తదితరులు పాల్గొన్నారు.

# డా.బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించి గణతంత్ర వేడుకలు నిర్వహించిన హరిజన బస్తీ వాసులు..



ప్రజావినికిడి,(హైదరాబాద్) 26, జనవరి బుద్వేల్ గ్రామ హరిజన బస్తీ వాసుల ఆధ్వర్యంలో ఘనంగా 76వ రిపబ్లిక్ డే వేడుకలను నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా బస్తి వాసులు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా బస్తివాసులు మూడు రంగుల జెండాను ఎగురవేసి తమ దేశభక్తిని చాటుకున్నారు.ఈ జెండా పండు కార్యక్రమానికి ప్రవీణ్ కుమార్,గోల్కొండ పూరన్ రాజ్,కోరని మల్లేష్,గుంటి రాజ్ కుమార్,గుంటి డింపు , కోరని కిరణ్ కుమార్ తదితరులు పాల్గొని ఆనందోత్సవాల మధ్య గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు.

# కోరని మల్లేష్ ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు..



ప్రజావినికిడి,(హైదరాబాద్): 76వ భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రపంచవ్యాప్తంగా ఉన్న భారతీయులంతా ఘనంగా వేడుకలు నిర్వహించుకున్నారు.

దేశ విదేశాల్లోనూ భారతీయులంతా రాజ్యాంగం అమలులోకి వచ్చి గణతంత్ర దేశంగా ప్రకటించుకున్న చారిత్రకమైన దినాన్ని పురస్కరించుకుని జనవరి 26న ఢిల్లీ ఎర్రకోట మొదలు గల్లీ గల్లీలో ఔత్సాహకులైన ప్రతి ఒక్కరూ మువ్వన్నెల జెండా రెపరెపల సాక్షిగా ఆనందోత్సాహాల మధ్య గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. దీనిలో భాగంగా బుద్వేల్ గ్రామం హరిజన బస్తి, రాజేంద్రనగర్ మండల్ కు చెందిన కోరని మల్లేష్,నరువ భాస్కర్,మంజు, సతీష్,రాజు,కోరని కిరణ్ కుమార్,కోరని మైపాల్ తదితరులు పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా బస్తీ యువత కోరని మల్లేష్ ను శాలువాతో సత్కరించారు.

# విద్యార్థిని విద్యార్థులకు పండ్లు పంపిణీ చేసిన

## రంగారెడ్డి జిల్లా అర్బన్ కౌన్సిల్ మెంబర్ కాటా విజయ గౌడ్..





ప్రజావినికిడి,(క్రొత్తపేట):76వ గణతంత్ర దినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకొని, కొత్తపేట జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో, విద్యార్థిని విద్యార్థులకు పండ్లు పంపిణీ చేసిన రంగారెడ్డి జిల్లా అర్బన్ కౌన్సిల్,మెంబర్ కాటా విజయ గౌడ్ ఆయన మాట్లాడుతూ,భారత పౌరులుగా ప్రతి ఒక్కరూ రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా ప్రజాస్వామ్య పరిరక్షణే ధ్యేయంగా నడుచుకివాలని ఆకాంక్షిస్తూ దేశ ప్రజలందరికి 76 వ గణతంత్ర దినోత్సవ శు భాకాంక్షలు తెలియజేస్తూ, విద్యార్థులు దేశానికి, స్వాతంత్రం తెచ్చిపెట్టిన మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలిఅన్నారు.ఈ కార్యక్రమంలో,( పిన్సిపాల్ డి.శంకర్ నాయక్,పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు..



ప్రజావినికిడి, (ఎల్బీనగర్):జనవరి 26, శ్రీ పింగళి వెంకయ్య ఛారిటబుల్ ట్రస్ట్ ప్రధాన కార్యాలయం విద్యా నగర్ లో76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. కేహెచ్ఎస్ జగదాంబ చైర్పర్సన్ ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా గుజరాతీ విద్యా మందిర్ నుండి రిటైర్డ్ ఉపాధ్యురాలుసురేక పింగళి వెంకయ్య కి బారత రత్న ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కొరారు.పింగళి వెంకయ్య స్మారక సమస్త చైర్పర్సన్ శామలరావుతో పాటు కార్యక్రమ నిర్వాహకులు మన్యం శ్రీకాంత్,అనుదీప్ కైరంకొండ,అందే సాయికిరణ్,కోదాటి వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.


# ఘనంగా గణతంత్ర దినోత్సవం వేడుకలు..



ప్రజావినికిడి,(సైదాబాద్):76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను సైదాబాద్ ఘనంగా నిర్వహించారు. సైదాబాద్ డివిజన్ అధ్యక్షుడు చక్రపాణి జాతీయ జెండాను ఎగరవేసి గౌరవ వందనం సమర్పించారు. వేడుకల్లో పాల్గొన్న సీనియర్ నాయకుడు గంట కృష్ణ,కవేటి రవి,టి రామారావు, సంతోష్,మురళీధర్,శివ,శ్రవణ్ కుమార్,కపిల్,సూరి, తదితరులు పాల్గొన్నారు.


# హుస్సేన్ సాగర్‌లో అగ్ని ప్రమాదం

**ముగ్గురికి గాయాలు, బాణసంచా పేలి రెండు పడవల్లో చెలరేగిన మంటలు, రెండు బోట్లు దగ్ధం, అగ్ని ప్రమాదం నుంచి క్షేమంగా బయటపడ్డ నలుగురు**



హైదరాబాద్ప్రజావినికిడి, జనవరి 26, : గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాద్ నెక్లెస్ రోడ్ లోని పీపుల్స్ ప్లాజా గ్రౌండ్స్‌లో భారత మాత ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన భరత మాతకు మహా హారతి కార్యక్రమంలో అపశృతి చోటు చేసుకుంది. పీపుల్స్ ప్లాజా వేదిక వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమంలో తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డితో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.కార్యక్రమం పూర్తయిన తర్వాత ఆదివారం రాత్రి బాణసంచా పేల్చేందుకు తెలంగాణ టూరిజం శాఖకు చెందిన రెండు బోట్లలో బాణ సంచా సామగ్రిని హుస్సేన్ సాగర్ మధ్యలోకి తీసుకెళ్లారు. టపాసులు పేలుస్తున్న క్రమంలో నిప్పు రవ్వలు తిరిగి అదే బోట్లపై పడటంతో వాటిలో నిల్వ చేసిన బాణసంచా పేలి భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. దీంతో రెండు బోట్లు పూర్తిగా దగ్ధమయ్యాయి. ప్రమాదం జరిగిన సమయంలో రెండు బోట్లలో ఏడుగురు ఉండగా వారిలో ముగ్గురికి గాయాలయ్యాయి. నలుగురు సురక్షితంగా ప్రమాదం నుంచి బయటపడ్డారు. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.

# సాయిరాం నగర్ లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు..



ప్రజావినికిడి,( రంగారెడ్డి):76 వ గణతంత్ర దినోత్సవాన్ని సాయిరాం నగర్ కాలనీ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలోని పార్క్ స్థలం ఓపెనింగ్ తో బీజేపీ స్టేట్ ఓబీసీ వైస్ ప్రెసిడెంట్ నాయకులు చింతల సురేందర్ యాదవ్ జెండా ఆవిష్కరణతో వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం కాలనీ అసోసియేషన్ కి జరిగిన ఎన్నికలు కమిటీ సభ్యులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు.ఎన్నికైన నూతన కార్యవర్గం సభ్యుల పరిచయ కార్యక్రమం కూడా ఘనంగా జరిగింది.సాయిరాం నగర్ కాలనీ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం.ప్రెసిడెంట్ వి రాఘవేంద్రా రెడ్డి,వైస్ ప్రెసిడెంట్ జీపీ లక్ష్మి నారాయణ,జనరల్ సెక్రటరీ డి.పవన్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ ఎం. కళ్యాణ్ చక్రవర్తి, ట్రెజరర్ఎస్ వెంకటా చారిఎగ్జిక్యూటివ్ మెంబెర్స్ ఏ. శివకుమార్,ఏ. తిరుపతయ్య,ఏ. శశికాంత్ తదితరులు పాల్గొన్నారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

# బెదిరింపుల వల్ల వ్యవస్థకు విఘాతం..

**టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్.. కేంద్ర మంత్రి బండి సంజయ్ కు కాంగ్రెస్ హితవు..**
**ఏ పథకానికి ఏ పేరుకొట్టుకోవాలనేది ప్రభుత్వ అభీష్టం.. తెలంగాణలో బీఆర్ఎస్ పనైపోయింది..**
**స్థానిక ఎన్నికల్లో మెజార్టీ సీట్లు సాధిస్తాం.**





ప్రజావినికిడి,(షాద్ నగర్):
బెదిరింపుల వల్ల ఫెడరల్ వ్యవస్థకు విఘాతం ఏర్పడుతుందని, ఏ పథకానికి ఏ పేరు పెట్టుకోవాలో రాష్ట్ర ప్రభుత్వ అభిష్టమని టీపీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గంలోని నందిగామ మండలం అప్పారెడ్డిగూడ గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో జరిగిన ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా స్థానిక మీడియాతో టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం ప్రజాపాలన చేపడుతోందని, ఇది చేతల ప్రభుత్వమని కొనియాడారు. ఎన్నికలకు ముందు టీపీసీసీ చీఫ్ గా రేవంత్ రెడ్డి గతంలో ఇచ్చిన ప్రతి హామీ నిలబెట్టుకుంటున్నారని స్పష్టం చేశారు. కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ఖర్గే సారథ్యంలో తెలంగాణ అభివృద్ధికి ఇచ్చిన హామీలకు కట్టుబడి కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. రైతు భరోసా. ఆత్మీయ రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గణతంత్ర వేడుకల రోజున సిద్ధమైందన్నారు. గత పదేళ్లుగా బీఆర్ఎస్ ప్రభుత్వ పాయాంలో ప్రజలు వీటి కోసం ఎంతో ఎదురుచూశారని అన్నారు. సంక్షేమ పథకాల ప్రారంభోత్సవంతో ప్రతి గ్రామంలో నేడు పండగ వాతావరణం నెలకొందన్నారు. ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని నిలబెట్టుకుంటామన్నారు.1 కోటి 78 లక్షల 541 కోట్ల పెట్టుబడులను విదేశాల నుండి ప్రతిష్టాత్మకంగా తెలంగాణ రాష్ట్రానికి తీసుకువచ్చిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిదన్నారు. బీఆర్ఎస్ పార్టీ గత ఎన్నికల సందర్భంగా అసెంబ్లీలో ఓడిపోయి, పార్లమెంటులో జీరో సీట్లకు పడిపోయిందని, మొత్తంగా బీఆర్ఎస్ పని అయిపోయిందని విమర్శించారు. రాజకీయంగా కోలుకోవడం కష్టమని అన్నారు.ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం వెంట ఉన్నారని అన్నారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో మెజార్టీ సీట్లు సాధించి తీరుతామని అన్నారు. సమర్థవంతమైన నాయకత్వాన్ని తీర్చిదిద్దుకొని ముందుకు సాగుతామన్నారు. ఇందిరమ్మ పేరిట పేదలకు ఇండ్లకు ఇస్తే బీజేపీకి కడుపు మంటగా ఉందన్నారు. దేశం కోసం ప్రాణాలు త్యాగం చేసిన ఇందిరాగాంధీ పేరిట ఇందిరమ్మ ఇండ్లు ఇస్తే కేంద్ర మంత్రి బండి సంజయ్ జీర్ణించుకోలేకపోతున్నారని అన్నారు. ఇది చాలా బాధాకరమని అన్నారు. మనం ఫెడరల్ వ్యవస్థలో ఉన్నామని, పరతులు, బెదిరింపులతో వ్యవస్థకు ప్రమాదమని అన్నారు. ఏ పథకానికి ఏ పేరు పెట్టుకోవాలనేది ప్రభుత్వ అభీష్టమని స్పష్టం చేశారు. కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం పన్నులు కడుతోందని, రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం నిధులు కేటాయించాల్సిందేనని అన్నారు.బండి సంజయ్ వాస్తవాలు తెలుసుకొని విమర్శలు చేయాలని హితవు పలికారు.ఈ మీడియా సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,మాజీ ఎమ్మెల్యేలు చౌలపల్లి ప్రతాప్ రెడ్డి,బీష్వ కిష్టయ్య,మాజీ జడ్పీటీసీ శ్యాంసుందర్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు జంగ నర్సింహ్మా యాదవ్, మాజీ ఎంపీపీలు ప్రియాంక,శివశంకర్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## పవన్ లోకేష్.... ఆల్ ఈజ్ వెల్ !



హైదరాబాద్ప్రజావినికిడి, జనవరి 26,
ఇటీవల కాలంలో తెలుగు తమ్ముళ్ళ ఉప ముఖ్యమంత్రి నినాదం కొంత రాజకీయ అలజడి సృష్టించింది. నారా లోకేష్ కి అర్జెంటుగా ఉప ముఖ్యమంత్రి పదవి ఇచ్చి ప్రమోట్ చేయాలని వరసబెట్టి సీనియర్ జూనియర్ తమ్ముళ్ళు అంతా కోరస్ గా ఈ నినాదాన్ని అందుకున్నారు. దాని మీద సోషల్ మీడియాలో రచ్చ రచ్చ అయింది.
వ్యవహారం శృతి మించి పోయింది అని గ్రహించిన తెలుగుదేశం జనసేన పార్టీలు రెండూ తమ క్యాడర్ కి కీలక ఆదేశాలు జారీ చేశాయి. ఉప ముఖ్యమంత్రి అంశం మీద మాట్లాడవద్దు అంటూ హెచ్చరించాయి. దాంతో వివాదం తాత్కాలికంగా చప్పబడిపోయింది. ఉంటే ఈ ఇష్యూ తరువాత 76 వ గణతంత్ర వేడుకలు ఆ మీదట గవర్నర్ అబ్దుల్ నజీర్ రాజ్ భవన్ లో ఇచ్చిన ఎట్ హోం కార్యక్రమంలో పవన్ లోకేష్ పరస్పరం ఆహ్లాదకరమైన వాతావరణంలో పలకరించుకుని మాట్లాడుకున్నారు. ఇద్దరి మధ్యన నవ్వులు పువ్వుల్ విరిసాయి. ఇద్దరూ ఒకరి మీద ఒకరు అభిమానంగా ఆప్యాయంగా ఉన్నట్లుగా విజువల్స్ బయటకు వచ్చాయి. దానిని చూసిన వారు అంతా ఆల్ ఈజ్ వెల్ అని అనుకునే లాగా ఉంది. ఇక విజయవాడ పేరేడ్ గ్రౌండ్స్ లో జరిగిన రిపబ్లిక్ వేడుకలకు మొదట నారా లోకేష్ వచ్చారు. ఆయన అందరినీ పలకరించుకుంటూ వెళ్ళారు. ఇక ఆయన తరువాత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వచ్చారు. ఇక వేదిక మీద చంద్రబాబు పవన్ లోకేష్ ముగ్గురూ పక్క పక్కనే ఆసీనులు అయ్యారు. చంద్రబాబు పవన్ మాట్లాడుకుంటూ కనిపించారు. అలాగే పక్కనే ఉన్న లోకేష్ తో పవన్ ఏదో విషయం మీద మాట్లాడుతూ కనిపించారు. ఇద్దరూ అనేక విషయాలు మాట్లాడుకున్నట్లుగా కనిపించారు. కట్ చేస్తే ఈవెనింగ్ రాజ్ భవన్ లో గవర్నర్ ఇచ్చిన తేనీటి విందు కార్యక్రమంలో కూడా ఒకే టేబిల్ వద్దనే పవన్ లోకేష్ చంద్రబాబు కూర్చున్నారు. అంతా కలసి మొత్తం కార్యక్రమాన్ని అహ్లాద పూర్వకమైన వాతావరణంలో తిలకించారు. దీనిని చూసిన వారు ఈ ముగ్గురూ సజావుగా ఉన్నారు కూటమి ప్రభుత్వంలో ఎలాంటి పొరపొచ్చాలు లేవు. నాయకుల మధ్యన ఎలాంటి గ్యాప్ అన్నది లేదు అని అనుకుంటున్నారు. అలాగే అగ్ర నేతల వైఖరి కూడా ఉంది. ఇక టీడీపీ కూటమిని ఎవరు విచ్ఛిన్నం చేయాలని చూసినా లేక గ్యాప్ ని కావాలని పెట్టాలని చూసినా వారు ఏ విధంగానూ సక్సెస్ కాలేరని ఈ నేతల తీరు అర్ధమయ్యేలా చేసింది. ఇక అయిదేళ్ళ పాటు ఎలాంటి అరమరికలు లేకుండా ఈ పొత్తు కొనసాగుతుందని మళ్ళీ పొత్తు పెట్టుకుని ఎన్నికలకు వెళ్తామని జనసేన టీడీపీ ఇప్పటికే ఒక క్లారిటీ మీద ఉన్న వేళ చిన్న విషయాలు ఏవీ పెద్ద రచ్చకు దారి తీయవని మరోసారి రుజువు అయింది అంటున్నారు.

# కర్తవ్యపథ్‌లో ఘనంగా 76వ గణతంత్ర వేడుకలు





న్యూఢిల్లీ : భారత 76 గణతంత్ర దినోత్సవ ఉత్సవాల్లో మనదేశ సైనిక పాటవం, ఆయుధ శక్తి సుస్పష్టమైంది. కర్యవ్యపథ్‌లో జరిగిన పరేడ్‌లో భారతీయ సంస్కృతి, శాస్త్ర సాంకేతిక రంగాల్లో సాధించిన ప్రగతితో పాటు, వివిధ రంగాల్లో సాధించిన ఘన విజయాలు ఇండోనేషియా ప్రెసిడెంట్ ప్రబో వో సుబియాంతో సమక్షంలో తేటతెల్లం అయ్యా యి. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సాంప్రదాయ గు ర్రపు బగ్గీలో ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా వచ్చిన ఇండోనేషియా అధ్యక్షుడు సుబియాంతోతో కలిసి కర్తవ్య పథ్ చేరుకున్నారు. రాష్ట్రపతికి, సుబియాంతోకు ప్రధాని మోదీ, రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్, ఇతర కేంద్ర మంత్రులు ఘన స్వాగతం ప లికారు. త్రివిధ దళాల అధిపతులు, దౌత్య ప్రతినిధులు, సీనియర్ అధికారులు పెద్దఎత్తున ఆదివారంనాటి రిపబ్లిక్ డే పరేడ్ కు హాజరయ్యారు. వారికి విమాన శ్రేణి, త్రివర్ణపతాకం రెపరెపలాడుతుండగా, హెలికాప్టర్లు స్వాగతం సమర్పించాయి.మొదట్లో దేశం వివిధ ప్రాంతాలనుంచి వచ్చిన దాదాపు ఐదువేల మంది గిరిజన, జానపద కళాకారులు కనువిందు చేస్తూ,దాదాపు 45 విభిన్న నృ త్య రూపాలను ప్రదర్శించారు. అతిథులను అలరించారు. సంగీత నాటక అకాడమీ ఆవిష్కరించి న 'జయతి జయ మమ భారతం' అనే సాంస్కృతిక కార్యక్రమం 11 నిముషాల పాటు సాగింది. గిరిజన మహా నాయకుడు బిర్సా ముండాకు నివాళులర్పిస్తూ దేశ సాంస్కృతి, సంప్రదాయాలకు అ ద్దంపడుతూ ఈ ప్రదర్శన సాగింది. ప్రయాగ్ రాజ్ లో ఘనంగా జరుగుతున్న మహాకుంభ మేళాను గుర్తు చేస్తూ ప్రత్యేక శకటాలతో పాటు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన కోటి కొప్పాక బొమ్మలతో కూడిన శకటం, వివిధ రాష్ట్రాలనుంచి వచ్చిన ప్రత్యేక శకటాలు, కేంద్ర మంత్రిత్వశాఖలు ఏర్పాటు చేసిన శకటాలు వరుసగా అలరించాయి. బుద్ధ భగవాను ని చిత్రంతో బీహార్ శకటం, కేంద్ర పునర్వినియో గ ఇంధన మంత్రిత్వశాఖ శకటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.
అనంతరం భారత రక్షణదళం పాటవ ప్రదర్శనలో బ్రహ్మోస్, పినాక, ఆకాశ్ తో సహా అస్త్ర సంపద, ఆర్మీ యుద్ధ పర్యవేక్షన వ్యవస్థ సంజయ్, డిఆర్ డీఓ రూపొందించిన ఉపరితలం నుంచి ఉపరితలంపై ప్రయోగించే ప్రళయ్ వ్యూహాత్మక క్షిపణులును తొలిసారిగా రిపబ్లిక్ డే పరేడ్ లో ప్రదర్శించారు. టి -90 భీష్మ యుద్ధ టాంక్ లు, ఆయుధ వాహక వాహనం శరద్, నాగ్ శిక్షణి వ్యవస్థ, రాకెట్ లాంచింగ్ వ్యవస్థ అగ్నిబాట్, బజ్ రంగ్, ఇతర ప్రత్యేక వాహన శ్రేణి పరేడ్ లో సాగాయి. ఈ రిపబ్లిక్ దినోత్సవ థీమ్ స్వర్ణిమ్ భారత్, విరాసత్, వికాస్‌ను ప్రతిబించిచే ప్రరదర్శన కర్తవ్యపథ్ లో సాగింది. రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భం కూడా ఈ ఉ త్సవాలలో ప్రతిబింబించింది. 1949 నవంబర్ 26న రాజ్యాంగ సభ భారత రాజ్యాంగాన్ని ఆమోదిస్తే,, 1950 జనవరి 26న రాజ్యాంగం అమలులోకి వచ్చింది. సారే జహాసే అచ్చా.. అన్న గీతాన్ని వివిధ వాద్యాలతో వాయిస్తుండగా 300 మందికి పైగా సాంస్కృతిక కళాకారులు అతిథులను అలరిస్తూ.. పరేడ్ గా సాగారు. కార్గిల్ యుద్ధవీరులు- ఇద్దరు పరమ్ వీర్ చక్రా అవార్డు గ్రహీతలు, సుబేదార్ మేజర్, రిటైర్డ్ కెప్టెన్ యోగేంద్ర సింగ్ యా దవ్, సుబేదార్ మేజర్ సంజయ్ కుమార్, అశో క్ చక్ర అవార్డు గ్రహీత లెఫ్టినెంట్ కల్నల్ జస్ రా మ్ సింగ్ ఈ పరేడ్‌లో పాల్గొనడం విశేషం. చివ ర్లో కెప్టెన్ అశిష్ రాణా నాయకత్వంలో డేర్ డెవి ల్స్ ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. కెప్టన్ డిం పుల్ సింగ్ భట్టి ఆధ్వర్యంలో మరో ప్రదర్శన సా గింది. సైనిక జవాన్లు మోటర్ సైకిల్ పై విన్యాసా లు చేస్తూ.. మంత్ర ముగ్ధులను చేశారు. అంతకు ముందు ప్రధాని మోడీ జాతీయ యుద్ధ స్మారకం వద్ద అమర వీరులకు నివాళులు అర్పించారు.
ప్రధాని నరేంద్ర మోడీ ప్రతి సంవత్సరం గణతంత్ర దినోత్సవం నాడు వే ర్వేరు రంగుల, స్టైళ్ల తలపాగాలతో చూపరులను ఆకట్టుకుంటున్నారు. ఈ సారి ఆయన పసుపు, ఎరుపు స్ట్రయిప్‌లు ఉన్న తలపాగ, పెద్ద గోధుమ రంగు జాకెట్‌తో అలరించారు. 76వ గణతంత్ర దినోత్సవం నాడు ఆయన తెల్లటి కుర్తా,పైజామా, తలపాగతో కనిపించారు. గత సంవత్సరం (2024) గణతంత్ర దినోత్సవం నాడు ఆయన బహురంగులు బంధనీ ప్రింట్ తలపాగ ధరించారు. బంధనీ తలపాగలను గుజరాత్, రాజస్థాన్‌ల లో విరివిగా వాడుతుంటారు. 2023లో మోడీ రాజస్థానీ బహురంగుల త లపాగను ధరించారు. 2019లో కూడా బహురంగుల తలపాగను ధరించారు. ఆయన తొలిసారి ప్రధాని అయిన 2014లో ఎర్రటి జోధ్‌పురి 'బంధేజ్' తలపాగను ధరించారు. 2015లో పసుపు రంగు తలపాగ, 2016 లో పింక్‌ఎల్లో తలపాగను ధరించారు. 2017లో పసుపు, ఎరుపు తలపాగను, 2018లో కాషాయ రంగు తలపాగను మోడీ ధరించారు. ప్ర తి గణతంత్ర దినోత్సవం నాడు ఆయన ధరించే వేర్వేరు తలపాగలు ప్రజల ను ఆకట్టుకుంటున్నాయి. 2022లో మాత్రం ఉత్తరాఖండ్‌కు చెందిన సాం ప్రదాయిక టోపీని ధరించారు. దానిపై బ్రహ్మకమలం గుర్తు ఉండింది.


# మోడీ సర్కార్ మీద రేవంత్ గరం గరం




కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం మీద తెలంగాణా కాంగ్రెస్ ప్రభుత్వ సారథి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గరం గరం అవుతున్నారు. గణ తంత్ర దినోత్సవ వేళ ఆయన ప్రసంగాలు హాట్ హాట్ గా సాగాయి. కేంద్రం తెలంగాణకు తీరని అన్యాయం చేస్తోంది అని ఆయన ఆరోపిస్తున్నారు ప్రతీ ఏటా గణతంత్ర వేడుకల సందర్భంగా కేంద్రం ప్రకటించే పౌర పురస్కారాల విషయంలో తెలంగాణాను అసలు పట్టించుకోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.
ఈసారి రెండు తెలుగు రాష్ట్రాలకు కలిపి ఏడు పద్మాలు వచ్చాయి. అందులో ఒకటి పద్మవిభూషణ్ అయితే మరొకటి పద్మ భూషణ్. అయిదు పద్మశ్రీలు. ఇక తెలంగాణాకు రెండు పద్మలా దక్కితే ఏపీకి అయిదు వచ్చాయి. దీని మీద ముఖ్యమంత్రి హోదాలో రేవంత్ రెడ్డి స్పందిస్తూ ఎంతో మంది ప్రతిభావంతులు పేర్లను సిఫార్సు చేస్తూ తమ ప్రభుత్వం కేంద్రానికి ప్రతిపాదనలు పంపించిందని చెప్పారు. అయినా కేంద్రం పట్టించుకోలేదని అన్నారు. పొరుగున ఉన్న ఏపీకి అయిదు పద్మాలు ఇచ్చారు ఓకే. అందులో ఒకటి తగ్గించి నాలుగు అయినా తెలంగాణాకు ఇవ్వలేకపోయారా అని ప్రశ్నించారు. దీని మీద కేంద్ర ప్రభుత్వానికి త్వరలో లేఖ రాయనున్నట్లుగా ఆయన తెలిపారు.
ఇక చూస్తే మరో అంశం మీద కూడా ఆయన మోడీ ప్రభుత్వం మీద ఫైర్ అయ్యారు. దేశంలోని అన్ని విశ్వవిద్యాలయాలకూ నియమించే ఉప కులపతులను ఇక మీదట రాష్ట్రాలతో నిమిత్తం లేకుండా కేంద్రమే నియమించాలని చూస్తోందని ఆయన ఆరోపించారు. దీని వల్ల రాష్ట్రాల అధికారాలు కేంద్రం లాగేసుకుంటోందని ఆయన ఫైర్ అయ్యారు.వర్శిటీల విషయంలో రాష్ట్రాల హక్కులను కేంద్రం ఎలా తీసుకుంటుందని ఆయన ధ్వజమెత్తారు. యూజీసీల ద్వారా కేంద్రం పెత్తనం చేయడానికి చూడడం తగదని అన్నారు. ఈ మేరకు యూజీసీ రూపొందిస్తున్న కొత్త నిబంధనలు రాజ్యాంగం మీద దాడి చేయడం లాంటిదే అని అన్నారు.
విశ్వవిద్యాలయాలు చైతన్యానికి కేంద్రాలు అని అక్కడ ఉప కులపతులుగా ఎవరిని నియమించాలి అన్నది రాష్ట్రాలు ప్రాంతీయంగా ఆలోచించుకుని తీసుకునే నిర్ణయంగా ఉంటుందని ఆయన చెప్పారు. రాష్ట్రాలకు ఉన్న అధికారాలు తీసుకోవడం సబబేనా అని ఆయన ప్రశ్నించారు.
అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలో అధికార విభజన అన్నది స్పష్టంగా ఉందని గుర్తు చేశారు. ఒక్కోటిగా రాష్ట్రాలకు ఉన్న అధికారాలను కేంద్రం గుంజుకోవాలని చూస్తే ఎలా అని ఆయన నిలదీశారు. ఇలాగే పరిస్థితి కొనసాగితే రాష్ట్రాలు నామమాత్రం అవుతాయని అన్నారు. దీని మీద సాటి సీఎంలతో కలసి పోరాటం చేస్తామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మొత్తానికి రేవంత్ రెడ్డి కేంద్రం మీద మోడీ ప్రభుత్వం మీద గట్టిగానే గరం గరం అవుతున్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక










# మనదే ఇదంతా..
# రవితేజ 'మాస్ జాతర' గ్లింప్స్ రిలీజ్

మాస్ మహరాజా రవితేజ హీరోగా భాను భోగవరపు దర్శకత్వంలో తెరకెక్కుతోన్న చిత్రం 'మాస్ జాతర'. 'మనదే ఇదంతా' ట్యాగ్‌లైన్. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. శ్రీలీల కథానాయికగా కనిపించనున్న ఈ చిత్రం మే 9న థియేటర్‌లలో సందడి చేయనుంది. నేడు రవితేజ పుట్టినరోజు. ఈ సందర్భంగా ఆయనకు చిత్రబృందం శుభాకాంక్షలు తెలుపుతూ.. 'మాస్ జాతర' అంటూ గ్లింప్స్ రిలీజ్ చేశారు.టైటిల్‌కు తగినట్లుగానే మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఉంది ఈ గ్లింప్స్. చాలా రోజుల తర్వాత పాత రవితేజ కనిపించబోతున్నాడని.. రవితేజ అభిమానులు కోరుకునే అన్ని అంశాలుంటాయని చిత్రబృందం తెలిపింది. ఈ చిత్రానికి భీమ్స్ సిసిరోలియో సంగీతాన్నందిస్తున్నారు.

# హైప్ పెంచేస్తున్న సుధీర్ బాబు
# సూపర్ న్యాచురల్ థ్రిల్లర్ జటాధర లుక్

టాలీవుడ్ యాక్టర్ నవ దళపతి సుధీర్ బాబు నటిస్తోన్న తాజా ప్రాజెక్ట్ జటాధర . తెలుగు, హిందీ బైలింగ్యువల్ ప్రాజెక్ట్‌గా వస్తోన్న ఈ చిత్రం ప్రీ ప్రొడక్షన్ దశలో ఉంది. రిపబ్లిక్ డే సందర్భంగా వెంకట్ కల్యాణ్ కథనందిస్తూ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాకు సంబంధించిన పోస్టర్‌ను షేర్ చేశారు. పాపులర్ జీ స్టూడియోస్ ఈ ప్రాజెక్టులో భాగస్వామ్యం కానుంది. యాక్షన్‌తో నిండిన, ఉత్కంఠభరితమైన సన్నివేశాలతో సాగే జటాధార మీ మనసును కదిలించబోతుంది. షూటింగ్ ఫిబ్రవరిలో ప్రారంభమవుతుంది. అంటూ రిపబ్లిక్ డే సందర్భంగా అప్‌డేట్ అందించారు మేకర్స్. అద్భుతమైన సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ అందించే నిర్మాణ విలువలతో సినిమా ఉండబోతున్నట్టు తాజా లుక్ చెప్పకనే చెబుతోంది. సూపర్ న్యాచురల్ థ్రిల్లర్‌గా రాబోతున్న ఈ సినిమా షూటింగ్ త్వరలోనే మొదలు కానుంది. ఈ చిత్రాన్ని శివన్ నారంగ్, ప్రేర్నా అరోరా, నిఖిల్ నందా, ఉజ్వల్ ఆనంద్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. గతేడాది హరోం హర, మా నాన్న సూపర్ హీరో సినిమాలో ప్రేక్షకుల ముందుకొచ్చాడు సుధీర్ బాబు. ఈ సారి రూటు మార్చి సూపర్ న్యాచురల్ థ్రిల్లర్‌తో రాబోతుండటంతో ప్రేక్షకుల్లో క్యూరియాసిటీ పెరిగిపోతుంది.



# హ్యాపీ రిపబ్లిక్ డే అంటూ అర్జున్ సర్కార్ సెల్యూట్..

## హిట్ 3 లుక్‌తో నాని థియేటర్లలోకి వచ్చే టైం ఫిక్స్

గతేడాది సరిపోదా శనివారం సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చాడు నాని ఈ స్టార్ యాక్టర్ నటిస్తోన్న చిత్రాల్లో ఒకటి హిట్ ఫ్రాంఛైజీ హిట్ 3 ఇప్పటికే శైలేష్ కొలను దర్శకత్వంలో వచ్చిన హిట్, హిట్-2 చిత్రాలు సూపర్ హిట్‌గా నిలిచాయి. ఇక హిట్ 3 కోసం అర్జున్ సర్కార్ డ్యూటీలో చేరిపోయాడు.. అంటూ మేకర్స్ నాని పాత్రపై స్నీక్ పీక్ అందిస్తూ గ్లింప్స్ విడుదల చేశారని తెలిసిందే.మంచు పర్వతాల మధ్య కారుతో దూసుకుపోతున్న హిట్ ఆఫీసర్‌ని ఇద్దరు పోలీస్ ఆఫీసర్లు ఛేజ్ చేస్తున్న సన్నివేశాలు హైప్ పెంచేస్తున్నాయి. భారతదేశం, భారతీయుల అమర స్ఫూర్తికి వందనం. హిట్ టీం తరపున గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు. HIT 3 2025 మే 1న ప్రపంచవ్యాప్తంగా సినిమా థియేటర్లలోకి వస్తోందని తెలియజేస్తూ కొత్త లుక్ విడుదల చేశారు. నాని గన్ పట్టుకొని సెల్యూట్ చేస్తున్న పోస్టర్ నెట్టింట వైరల్ అవుతోంది. ఈ చిత్రాన్ని వాల్‌పోస్టర్ సినిమా, నాని హోం బ్యానర్ యునానిమస్ ప్రొడక్షన్స్ పై ప్రశాంతి త్రిపురనేని తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే హిట్ ఆఫీసర్ అర్జున్ సర్కార్‌గా నాని సిగార్ తాగుతూ, రక్తపు చేతులతో కారు నడుపుతూ, మరోవైపు గొడ్డలితో స్టైలిష్‌గా కనిపిస్తూ సినిమాపై అంచనాలు పెంచేస్తున్నాడు నాని. ఈ చిత్రానికి మిక్కీ జె మేయర్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.

# అఖండ 2 నుంచి ప్రగ్యా జైస్వాల్ ఎందుకు తప్పుకుంది..?



అఖండ 2లోకి కొత్త హీరోయిన్ వచ్చింది.. ఆల్రెడీ ఉన్న హీరోయిన్ వెళ్లిపోయింది. దాంతో నందమూరి అభిమానుల్లోనే కాదు బయట కామన్ ఆడియన్స్‌లో కూడా అనుమానాలు మొదలయ్యాయి. బాలయ్య హీరోగా బోయపాటి శ్రీను తెరకెక్కిస్తున్న అఖండ 2 షూటింగ్ లో వేగంగా జరుగుతుంది. అక్కడే కొన్ని కీలకమైన సన్నివేశాలు చిత్రీకరిస్తున్నాడు దర్శకుడు బోయపాటి. ఇక మ్యాటర్ ఏంటంటే.. ఈ సినిమా నుంచి ప్రగ్యా జైస్వాల్ తప్పుకుంది. ఆమె స్థానంలోకి సంయుక్త మీనన్ వచ్చింది. ఈ మధ్యే బాలయ్యతో కలిసి ఓ గోల్డ్ యాడ్ చేసింది సంయుక్త. అలాగే ఆయనతో కలిసి ఓ షాపింగ్ మాల్ ఓపెనింగ్‌కు కూడా వచ్చింది.బహుశా ఆ పరిచయంతోనే అఖండ 2 హీరోయిన్ రేసులో సంయుక్త ముందుంది. అయితే సంయుక్త రావడం వరకు ఓకే కానీ బాలయ్యతో ఇప్పటికే రెండు సినిమాలు చేసిన ప్రగ్యా జైస్వాల్ ఈ సినిమా నుంచి తప్పుకోవడమే అందరికీ ఆశ్చర్యం కలిగిస్తుంది. ఇప్పటికే అఖండతో పాటు మొన్నొచ్చిన డాకు మహారాజ్‌లోనూ ప్రగ్యా నటించింది. బాలయ్యతో ఈమెది బ్లాక్‌బస్టర్ జోడీ కూడా. ఇంత రిలేషన్ ఉన్నా ఎందుకు సినిమా నుంచి తప్పుకుంది అనేది అర్థం కాని విషయం చాలా మందికి. అసలు ఈమె తప్పుకుందా లేదంటే తప్పించారా అనే అనుమానాలు కూడా ఉన్నాయి. అయితే తనకు తానుగా అఖండ 2 నుంచి ప్రగ్య బయటికి వచ్చిందని తెలుస్తుంది. సినిమాలో ఈమె 17 ఏళ్ళ అమ్మాయికి తల్లిగా నటించాల్సి ఉంది.. ఇలా చేస్తే తన ఇమేజ్ మారిపోతుందనే భయంతోనే ఈమె తప్పుకుందని తెలుస్తుంది. అఖండలో ఉన్న చిన్నపాప పెరిగి పెద్దైన తర్వాత ఆమెకు ఓ సమస్య వస్తే.. అప్పుడు మాటిచ్చి వెళ్లిపోయిన అఖండ మళ్లీ వెనక్కి వచ్చి ఆ సమస్యను ఎలా తీరుస్తాడు అనే కథతోనే అఖండ 2 వస్తుంది. అంత పెద్ద అమ్మాయికి అమ్మగా చేస్తే కెరీర్‌లో ఇబ్బందులు వస్తాయనే ప్రగ్యా ఈ సినిమా నుంచి తప్పుకుందని వార్తలొస్తున్నాయి. మరి ఆ 17 ఏళ్ళ అమ్మాయి తల్లిగా సంయుక్త మీనన్ ఎలా సెట్ అవుతుందో చూడాలిక.

# 'దళపతి 69' నుంచి విజయ్ సెకండ్ లుక్ రిలీజ్



తమిళ సూపర్ స్టార్ దళపతి విజయ్ మరికొన్ని రోజుల్లో సినిమాలు దూరమవుతున్న విషయం తెలిసిందే. గత ఏడాది రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చిన విజయ్ తమిళ వెట్రి కళగం అనే పార్టీని స్థాపించాడు. ఇక నుంచి తాను పూర్తిగా రాజకీయల్లోనే ఉంటానని.. ఇదే తన చివరి చిత్రం అంటూ దళపతి69 ప్రాజెక్ట్‌ను ప్రారంభించాడు. జన నాయగన్ (ప్రజల నాయకుడు) అనే టైటిల్‌తో వస్తున్న ఈ ప్రాజెక్ట్‌ను కార్తీ (ఖాకీ) సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్న హెచ్.వినోద్ దర్శకత్వం వహించబోతున్నాడు.రిపబ్లిక్ డే కానుకగా ఈరోజు ఉదయం చిత్రం నుంచి ఫస్ట్ లుక్‌తో పాటు టైటిల్‌ను రివీల్ చేసిన విషయం తెలిసిందే. తాజాగా మూవీ నుంచి విజయ్ సెకండ్ లుక్ పోస్టర్‌ను వదిలారు. కొరడా పట్టుకుని ఉన్న విజయ్ లుక్ ప్రస్తుతం వైరల్‌గా మారింది. ఈ చిత్రానికి అనిరుధ్ సంగీతం అందించనుండగా.. కన్నడ టాప్ బ్యానర్ కేవీఎన్ ప్రొడక్షన్ ఈ మూవీని నిర్మించనుంది. ప్రేమలు ఫేమ్ మమితా బైజు ఈ సినిమాలో కథానాయికగా నటిస్తుంది. ఈ సినిమాను అక్టోబర్ 2025న వరల్డ్ వైడ్‌గా ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు చిత్రబృందం వెల్లడించింది.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613